తొమ్మిదేండ్ల ఆర్థికం.. దేశానికే ఆదర్శం

- కేసీఆర్ పాలనలో ప్రబల ఆర్థికశక్తిగా రాష్ట్రం
- తలసరి ఆదాయం 152%, జీఎస్డీపీ 160%
- దేశంకంటే రాష్ట్రంలో 1,40,122 ఎక్కువ
- 'తెలంగాణ స్టేట్ ఏ గ్లాన్స్' పుస్తకంలో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి

తెలంగాణ, జాతీయ తల'సిరి' వివరాలు

ఆర్థిక సంవత్సరం	తలసరి ఆదాయం		వృద్ధి శాతం	
	తెలంగాణ	దేశం	తెలంగాణ	దేశం
2014-15	1,24,104	86,647	10.6	9.5
2015-16	1,40,840	94,797	13.5	9.4
2016-17	1,59,395	1,04,880	13.2	10.6
2017-18	1,79,358	1,15,224	12.5	9.9
2018-19	2,09,848	1,25,946	17.0	9.3
2019-20	2,31,326	1,32,341	10.2	5.1
2020-21	2,25,663	1,27,065	-2.4	-4.0
2021-22	2,70,839	1,48,524	20.0	16.9
2022-23	3,12,398	1,72,276	15.3	16.0

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించాక తెలంగాణ తొమ్మిదేండ్ల అనతి కాలంలోనే తిరుగులేని ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. స్వరాష్ట్రంగా ఏర్పడేనాటికి తెలంగాణ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. దీంతో రాష్ట్ర ఆర్థిక రంగంపై తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్ర రాబడి ఎంత? ఖర్చులేమిటి? అనే అంశాలపై శ్రద్ధ పెట్టారు. అనేక సంస్కరణలతో సంపదను సృష్టించి ప్రజలకు పంచిపెట్టారు. ఫలితంగా రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం సమూలంగా మారిపోయింది. తద్వారా తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవడంతోపాటు దశాబ్దాల చరిత్ర కలిగిన రాష్ట్రాలకు ఆర్థిక పాఠాలు బోధించే స్థాయికి ఎదిగింది. అందుకు మరో ప్రబల నిదర్శనమే తాజాగా విడుదలైన 'తెలంగాణ స్టేట్ ఏ గ్లాన్స్' పుస్తకం. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడేనాటికి తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నది? గత తొమ్మిదేండ్లలో రాష్ట్రం ఆర్థికంగా ఏ స్థాయికి ఎదిగింది? అనే విషయాలను ఈ పుస్తకంలో స్పష్టంగా పొందుపరిచారు.

తలసరి ఆదాయంలో టాప్

ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందిందని చెప్పేందుకు తలసరి ఆదాయాన్నే ప్రధాన గీటురాయిగా తీసుకుంటారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నది. గత తొమ్మిదేండ్లలో రాష్ట్ర తలసరి ఆదాయం రెండున్నర రెట్లకుపైగా పెరిగింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ.1,24,104గా ఉన్న తెలంగాణ తలసరి ఆదాయం.. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.3,12,398కి ఎగబాకింది. ఇదే సమయంలో దేశ తలసరి ఆదాయం రూ.86,647 నుంచి రూ.1,72,276కి పెరిగింది. దీని కంటే తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,40,122 ఎక్కువ. 2014-15తో పోలిస్తే 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ తలసరి ఆదాయం 152 శాతం వృద్ధి చెందింది. అదే సమయంలో దేశ తలసరి ఆదాయ వృద్ధి 99 శాతానికి పరిమితమైంది. 'తెలంగాణ స్టేట్ ఏ గ్లాన్స్' గణాంకాల ప్రకారం.. తలసరి ఆదాయంలో తెలంగాణ గత తొమ్మిదేండ్లలో 12.2% వార్షిక సగటు వృద్ధిరేటు (యాన్యువల్ యావరేజ్ గ్రోత్ రేట్-ఏఏజీఆర్)ను, 12.2% చక్ర వార్షిక వృద్ధిరేటు (కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్-సీఏజీఆర్)ను సాధించింది. ఇదే సమయంలో దేశ ఏఏజీఆర్ 9.2 శాతానికి, సీఏజీఆర్ 9 శాతానికి పరిమితమైంది.

తెలంగాణ జీఎస్డీపీ 160% వృద్ధి

దేశమైనా, రాష్ట్రమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందిందా? లేక మందగమనంలోకి జారుకున్నదా? అన్నదాన్ని నిర్ణయించడంలో జీడీపీ/జీఎస్డీపీనే కీలకం. జీడీపీ వృద్ధి చెందితే దేశం, జీఎస్డీపీ వృద్ధి చెందితే రాష్ట్రం ఆర్థిక, సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో పురోగమించినట్టే. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఏ దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా పెట్టుబడులు పెట్టాలన్నా, పరిశ్రమలు స్థాపించాలన్నా జీడీపీ/జీఎస్డీపీలనే ప్రామాణికంగా తీసుకుంటాయి. అటువంటి జీఎస్డీపీలో తెలంగాణ గత తొమ్మిదేండ్లలో ఏకంగా 160% వృద్ధిని సాధించింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.5,05,849 కోట్లుగా ఉన్న రాష్ట్ర జీఎస్డీపీ.. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.13,13,391 కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో దేశ జీడీపీ రూ.1,24,67,959 కోట్ల నుంచి రూ.2,72,40,712 కోట్లకు చేరడంతో వృద్ధి 118 శాతానికే పరిమితమైంది. 'తెలంగాణ స్టేట్ ఏ గ్లాన్స్' లెక్కల ప్రకారం.. జీఎస్డీపీలో తెలంగాణ గత తొమ్మిదేండ్లలో 12.7% ఏఏజీఆర్‌ను, 12.7% సీఏజీఆర్‌ను సాధించింది. ఇదే సమయంలో దేశ ఏఏజీఆర్ 10.5 శాతానికి, సీఏజీఆర్ 10.3 శాతానికి పరిమితమైంది.

జీఎస్‌డీపీ/జీడీపీ పెరుగుదల ఇలా..

ఆర్థికసంవత్సరం	తెలంగాణ		దేశం	
	జీఎస్‌డీపీ (రూ.కోట్లలో)	వృద్ధి శాతం	జీడీపీ (రూ.కోట్లలో)	వృద్ధి శాతం
2014-15	5,05,849	12.0	1,24,67,959	11.0
2015-16	5,77,902	14.2	1,37,71,874	10.5
2016-17	6,58,325	13.9	1,53,91,669	11.8
2017-18	7,50,050	13.9	1,70,90,042	11.0
2018-19	8,57,427	14.3	1,88,99,668	10.6
2019-20	9,50,090	10.8	2,01,03,593	6.4
2020-21	9,42,814	-0.8	1,98,29,927	-1.4
2021-22	11,28,907	19.7	2,34,71,012	18.4
2022-23	13,13,391	16.3	2,72,40,712	16.1

నగరంలోని ఓ కాలనీలో పరుచుకున్న పొగమంచు

రాష్ట్రంపై చలిపంజా

- రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రత
- గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- రాజేంద్రనగర్‌లో 12.5 డిగ్రీల నమోదు

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరుగుతున్నది. బుధవారం చలి ఒక్కసారిగా మరింత పెరిగింది. మరో రెండు, మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత సాధారణ స్థితికి చేరుకుని, నెలాఖరుకు మళ్లీ పెరుగుతుందని పేర్కొన్నది. చలికి తోడు చలిగాలులు కూడా వీస్తాయని, రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఒక డిగ్రీ తక్కువగా నమోదవుతాయని తెలిపింది. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో 12-13 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొన్నది.

చిన్నారులు, వృద్ధులు జాగ్రత్త

రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు 28 నుంచి 31 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు కూడా గణనీయంగా పడిపోతున్నాయి. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో అత్యంత కనిష్ఠంగా 12.5 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా, మెదక్‌లో 12.8, పటాన్‌చెరులో 13.2, ఆదిలాబాద్‌లో 13.7, హకీంపేటలో 14.5, హనుమకొండలో 15, దుండిగల్‌లో 15.7, రామగుండంలో 14.6, నిజామాబాద్‌లో 16.1, హైదరాబాద్‌లో 16.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఖమ్మంలో 17, మహబూబ్‌నగర్‌లో 18.5, భద్రాచలంలో 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించారు. చలి గాలుల వల్ల అనారోగ్యం బారిన పడకుండా దుస్తులు, ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

HDFC BANK

We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా బుకింగ్‌లేకుండా, సాధారణ ప్రజలందరికీ అందుబాటులోనూ తెలుగు రాష్ట్రాలలోపలా మరియు పక్కన ఉన్న రాష్ట్రాలలోనూ సంబంధించిన తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం నెయ్యడానికి ప్రకటించబడుతుంది. ప్రత్యేకంగా బుకింగ్‌లేకుండా అందరు స్వయంగా సంతరం చేసిన బుక్ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న బుకింగ్‌లను చెల్లించడమోగాక, బుక్ అయినవారు చెల్లించవలసిందిగా కోరి డిఫాల్ట్ అయిన బ్యాంకు తిరిగివచ్చే (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తనఖాలో పెట్టిన బంగారు నగలు వేలం చేయబడతాయి. తిరిగి పేర్కొన్న బుక్ ఒప్పందాన్ని తిరిగి చెల్లించవలసిందిగా బుకింగ్‌లేకుండా 7 రోజుల ముందు గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు బుక్ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసి పాడ్డు బ్యాంకు రద్దుగయింది. బ్యాంకుకు చెల్లించవలసిన బుక్ మొత్తం చెల్లించడంలో బుకింగ్‌స్తులు నిర్లక్ష్యం వహించడంతో, బుక్ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ తనఖా పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం బ్యాంకు తనఖాలు చేసిన బుకింగ్‌లకు బ్యాంకుకు చెల్లించవలసిన బుక్ మొత్తం చెల్లించడంలో బుకింగ్‌స్తులు నిర్లక్ష్యం వహించడంతో, బుక్ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ తనఖా పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం బ్యాంకు తనఖాలు చేసిన బుకింగ్‌లకు బ్యాంకుకు చెల్లించవలసిన బుక్ మొత్తాన్ని రాబట్టుకోగలదని గుర్తించబడింది.

బంగారు తెలిసిన పెద్దల ప్రకారం బంగారు తెలిసిన తనఖా పట్టి వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో బంగారు తెలిసిన లేదా తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించబడుతుంది లేదా పూర్తి రాబడులయినా, సరేగా తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించడానికు లేదా తొలగించడానికు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్రమ సంఖ్య	లోన్/అప్లికేషన్ నం.	బుకింగ్‌స్తుల పేరు	బుక్ తేదీ	బుక్ మొత్తం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73935707	మహ్మద్ అమ్జాద్ ఉద్దీన్	16-01-23	84000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
2	74049517	సజ్జలపల్లి సాయి కుమార్	13-03-23	366000	0042-సికింద్రాబాద్-హైదరాబాద్	22-12-2023 3.30 PM
3	73367319	అయాలపోయినపాటి అనిత	30-12-21	140000	0045-చంద్రా నగర్-హైదరాబాద్	22-12-2023 3.30 PM
4	73591443	శ్రీనివాస్ కే	29-09-22	69971	0081-హుమాయున్‌నగర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
5	73398405	మహ్మద్ పాషా	28-01-22	64000	0081-హుమాయున్‌నగర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
6	74405713	గురం ప్రవీణ్ కుమార్	28-07-23	144400	0365-మెహదీపట్నం-హైదరాబాద్	21-12-2023 3.30 PM
7	73167212	సుమలత బిరుదు	06-09-21	285000	0375-హనుమకొండ-వరంగల్	21-12-2023 3.30 PM
8	72409567	దయాకర్ కుమార్ పుష్ప	05 02 20	2049583	0377-బోయగూడ పల్లి-హైదరాబాద్	21-12-2023 3.30 PM
9	74235699	వేంకటేశ్వర్లు బాయిరి	29-05-23	335000	0416-గచ్చిబౌలి-హైదరాబాద్	21-12-2023 3.30 PM
10	74258538	వేంకటేశ్వర్లు బాయిరి	05-06-23	175000	0416-గచ్చిబౌలి-హైదరాబాద్	21-12-2023 3.30 PM
11	73416090	సాయికిరణ్ పూలకుంట	14-02-22	510000	0642-S R నగర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
12	74457469	యదాతాగం సుజిత	14-08-23	95000	0642-S R నగర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
13	72200412	రాయిపేంద్ర సత్యనారాయణ గొడూరు	11-09-19	65797	0642-S R నగర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
14	74276123	రేమ్ అరుణ్ సింగ్	12-06-23	230000	0700-బాలానగర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
15	73698391	బద్ది నాగ వీరకుమార్	07-09-22	92000	0700-బాలానగర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
16	73697342	బద్ది నాగ వీరకుమార్	07-09-22	41000	0700-బాలానగర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
17	74213241	బ్యాతరాం కిరణ్ కుమార్	20-05-23	643500	0811-రామచంద్రాపురం -హైదరాబాద్	21-12-2023 3.30 PM
18	73300700	శ్రీకాంత్ చెల్ల	03-11-21	380000	0811-రామచంద్రాపురం -హైదరాబాద్	21-12-2023 3.30 PM
19	73673546	షేక్ జావిద్ బాషా	16-06-22	34400	0882-కూకట్‌పల్లి	21-12-2023 3.30 PM
20	73985865	బోయ అనిల్ కుమార్	09-02-23	62700	1014-మహబూబ్‌నగర్	22-12-2023 3.30 PM
21	74098529	గాండ్ల సర్వయ్య	04-04-23	75000	1021-బంజారాహిల్స్-హైదరాబాద్	22-12-2023 3.30 PM
22	73690550	గూడెపు మంజుల	28-06-22	420000	1041- కుత్బుల్లాపూర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
23	74489793	మహ్మద్ అమ్జాద్	29-08-23	185000	1041- కుత్బుల్లాపూర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
24	73957595	మహిళా భాస్కర్	27-01-23	66000	1042-ఉప్పల్-హైదరాబాద్	22-12-2023 3.30 PM
25	74125955	రాజా అక్షిత	18-04-23	21400	1042-ఉప్పల్-హైదరాబాద్	22-12-2023 3.30 PM
26	74386093	కోరబోయి అర్జున	20-07-23	151000	1228-వనస్థలి పురం-హైదరాబాద్	26-12-2023 3.30 PM
27	74187930	మహేశ్ పాల కుండే	11-06-23	37000	1621-బల్కంపేట్-హైదరాబాద్	22-12-2023 3.30 PM
28	73331321	బొమ్మకి శిరీష	15-09-21	368000	1628-షేక్‌పేట్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
29	73233375	మహ్మద్ మొహమ్మద్ అబ్బాస్	16-09-21	87000	1628-షేక్‌పేట్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
30	73215274	బొడ్డు రాజేష్	06-09-21	222381	1630-జగిత్యాల	26-12-2023 3.30 PM
31	73235257	మహ్మద్ షకీల్ ఆలీ	17-09-21	371000	1630-జగిత్యాల	21-12-2023 3.30 PM
32	73669176	మంగళపల్లి గోవర్ధన్ రెడ్డి	14-06-22	330000	1638-తాండూరు	21-12-2023 3.30 PM
33	73518212	గుడు ప్రసాద్ యాదగిరి	10-05-22	207700	1642-జగిత్యాల	21-12-2023 3.30 PM
34	74226068	దుబ్బ ప్రదీప్ బాబు	25-05-23	342000	1900-హయత్‌నగర్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
35	74241417	ఖలీల్ మహ్మద్ బాషా	31-05-23	475000	2083-జాతీయ కార్మిక రోడ్ నెం. 36, హైదరాబాద్	22-12-2023 3.30 PM
36	73009316	అని రాజా	17-04-21	100700	2095-తిరుపతి	22-12-2023 3.30 PM
37	73715706	ఓంప్రకాశ్ బాబాలాల్ అహిర్వార్	17-09-22	130000	2098-JPN రోడ్-వరంగల్	21-12-2023 3.30 PM
38	72743724	షేక్ సద్దాం	06-10-22	94000	2276-కర్నూల్	22-12-2023 3.30 PM
39	73689149	మంగళి అంజనేయులు	02-09-22	80000	2302-అనంతపురం	22-12-2023 3.30 PM
40	73685008	పోలిశెట్టి మాలాద్రి	24-06-22	120000	2323-మిర్యాలగూడ	22-12-2023 3.30 PM
41	73723450	మజాజ రాయప్ప	22-09-22	66000	2323-మిర్యాలగూడ	22-12-2023 3.30 PM
42	73724823	గుడి మురళీకృష్ణ	23-09-22	105000	2352-ఆకునూరు	26-12-2023 3.30 PM
43	74478093	మహిళ చరణ్	23-08-23	422000	2390-సనత్‌నగర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
44	73141183	బొల్లం సునీత	23-07-21	102500	2423-వరంగల్	26-12-2023 3.30 PM
45	73151087	మరాటి సంతోష్ కుమార్	29-07-21	115000	2479-విద్యానగర్ నగర్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
46	73109326	మరాటి సంతోష్ కుమార్	03-07-21	46000	2479-విద్యానగర్ నగర్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
47	74179830	కలకాయల జోసెఫ్ బాబు/కుమార్	09-05-23	30000	2479-విద్యానగర్ నగర్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
48	73119657	పెద్దగాని సునీత	09-07-21	437000	2604-యూసుఫ్‌గూడ-హైదరాబాద్	26-12-2023 3.30 PM
49	73516976	నుర్సా బాలక్	09-05-22	30000	2604-యూసుఫ్‌గూడ-హైదరాబాద్	26-12-2023 3.30 PM
50	73957282	షేక్ సమీరా	27-01-23	100100	3611-మణికొండ-హైదరాబాద్	27-12-2023 3.30 PM
51	73960334	షేక్ సమీరా	30-01-23	50100	3611-మణికొండ-హైదరాబాద్	27-12-2023 3.30 PM
52	73941331	షేక్ సమీరా	19-01-23	28000	3611-మణికొండ-హైదరాబాద్	27-12-2023 3.30 PM
53	74212036	గోడిశ ప్రవీణ్	20-05-23	152000	3947-అయోధ్య ఎస్టేట్-హైదరాబాద్	22-12-2023 3.30 PM
54	74076388	గోడిశ ప్రవీణ్	23-03-23	92000	3947-అయోధ్య ఎస్టేట్-హైదరాబాద్	22-12-2023 3.30 PM
55	73749156	మహమ్మద్ సుల్తాన్	10-10-22	247000	4164-బాగేర్ రోడ్ LB నగర్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
56	74324922	మందలి సరళ	29-06-23	101000	4164-బాగేర్ రోడ్ LB నగర్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
57	73611658	ఐ కృష్ణ	13-07-22	90000	4164-బాగేర్ రోడ్ LB నగర్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
58	74165440	బత్తుల మల్లేష్	05-05-23	62000	4164-బాగేర్ రోడ్ LB నగర్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
59	73496147	అమరాన్ లక్ష్మి ముప్పాల	25-04-22	15000	4164-బాగేర్ రోడ్ LB నగర్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
60	73248675	రాయి కుమార్ సూర్యనేని	24-09-21	119000	4195-యాదవల్లి రోడ్-వరంగల్	21-12-2023 3.30 PM
61	74295082	దీపిక బస్వోజు	17-06-23	67000	4216-హైటెక్ సిటీ 2-హైదరాబాద్	22-12-2023 3.30 PM
62	73951844	జ్యోతి తాడికొండ	24-01-23	606000	4262-రామంతాపూర్-హైదరాబాద్	22-12-2023 3.30 PM
63	74023820	బస్వ ఓదుగంటి	27-02-23	370000	4262-రామంతాపూర్-హైదరాబాద్	22-12-2023 3.30 PM
64	73474931	వీ సత్యనారాయణ రాజా	06-04-22	665000	4277-మారాజుపేట మెయిన్ రోడ్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
65	73578050	జయరాజ్ ఎస్	20-06-22	53000	4277-మారాజుపేట మెయిన్ రోడ్-హైదరాబాద్	26-12-2023 3.30 PM
66	74315309	తుమ్మ పరమేశ్వర్ రావు	26-06-23	239300	4298-మల్కాజిగిరి-హైదరాబాద్	22-12-2023 3.30 PM
67	73443045	దర్శి వెంకటలక్ష్మి జాగర్లముడి	08-03-22	103000	4299-మల్కాజిగిరి-హైదరాబాద్	22-12-2023 3.30 PM
68	73883404	మర్రిపల్లి సాయి కృష్ణారెడ్డి	21-12-22	310000	4338-రామకృష్ణాపురం-హైదరాబాద్	22-12-2023 3.30 PM
69	73859438	మర్రిపల్లి సాయి కృష్ణారెడ్డి	09-12-22	170000	4338-రామకృష్ణాపురం-హైదరాబాద్	22-12-2023 3.30 PM
70	74214454	కిరణ్ సింగ్	22-05-23	130800	4480-మల్కాజిగిరి-హైదరాబాద్	22-12-2023 3.30 PM
71	74369279	కాసాని అనురాధ	14-07-23	50800	8145-ఫైనా	22-12-2023 3.30 PM
72	73642570	బాగూరావు రెడ్డి మగనపల్లి	04-08-22	118000	9087-SR నగర్-హైదరాబాద్	21-12-2023 3.30 PM
73	72941115	సంపత్ వెంకట కృష్ణకుమార్	19-01-23	87000	9095-రసూలా బ్రిడ్జ్‌సిటీ-హైదరాబాద్	22-12-2023 3.30 PM
74	73515225	తుమ్మ మోహనరావు	07-05-22	75000	9095-రసూలా బ్రిడ్జ్‌సిటీ-హైదరాబాద్	22-12-2023 3.30 PM

ఈ వేలం "ఎత్తిన తుట్టెకు అత్తెడు" మరియు "ఉన్నది తుట్టెడు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారం ఆభరణాల అమ్మకపు స్వచ్ఛత క్యారెట్ కలుపు, బరువు లేదా నంబరుపైన సంబంధించిన ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా బాధ్యతలేని ఎట్టి సాక్ష్యాలలో బ్యాంకు బహిర్గతం చేయదు మరియు అన్ని అమ్మకాలు తుది మరియు అన్ని అమ్మకాలకు వర్తించే నియమాలతో ఉంటాయి. సదరు బంగారు ఆభరణాల అమ్మకపు స్వచ్ఛత క్యారెట్ కలుపు, బరువు లేదా సంఖ్యపై గుర్తించిన తప్పులు లేదా అమ్మకపు స్వీకరించినట్లయితే, వారు వెంటనే వెంకటేశం చేయడం మరియు సదరు బంగారు ఆభరణాల అమ్మకపు స్వచ్ఛత క్యారెట్ కలుపు, బరువు లేదా సంఖ్యపై ఎటువంటి సందేహాలు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే రాష్ట్రపు వేలం నిర్వహించబడుతుంది. నిర్వహించిన తరువాత ఎటువంటి అభ్యంతరాలు అంగీకరించబడవు. వేలం జరిగే సమయంలో కొనుగోలుదారులు తప్పనిసరిగా కొనుగోలు చేసిన వస్తువులకు పూర్తి చెల్లింపు చేయవలసి ఉంటుంది. వేలం జరిగే సమయంలో కొనుగోలుదారులు తప్పనిసరిగా కొనుగోలు చేసిన వస్తువులకు పూర్తి చెల్లింపు చేయవలసి ఉంటుంది. బ్యాంకు తన అభీష్టం మేరకు ఏ సమయంలోనైనా ఈ వేలం ప్రక్రియ మరియు అమ్మకాలు (మరియు ఇంకా) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న నియమాలు(లు), షరతులు మరియు ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన ఈ సమ్మతిలో బుక్ అయిన లోన్ మొత్తం చెల్లించబడకపోతే, బ్యాంకు తదుపరి నోటీసు లేకుండా సదరు బుకింగ్‌లో నిర్ణయించిన తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి మినహాయింపు లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా దేనినైనా ఒక బ్యాచ్‌కు కాని లేదా అన్ని బ్యాచ్‌కు కాని రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అభీష్టత అధికారి కలిగి ఉన్నారని తెలుపుచేయడమైనది.

స్థలం: హైదరాబాద్,
తేదీ: 14-12-2023

అభీష్టత అధికారి
HDFC బ్యాంక్ లిమిటెడ్

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి

- చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య
- ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు

హైదరాబాద్, డిసెంబర్13 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో 50% రిజర్వేషన్లను కల్పించాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. దీనికి బీసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆగమేఘాల మీద 10% రిజర్వేషన్లు కల్పించిన బీజేపీ ప్రభుత్వం, బీసీలు 30 ఏండ్లుగా పోరాడుతున్నా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. దేశంలో బీసీలను బిచ్చగాళ్లను చేశారని ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు రాజకీయరంగంలో బీసీల ప్రాతినిధ్యం 14% దాటలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని, 29 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాల నుంచి ఒక్క బీసీ పార్లమెంట్ సభ్యుడు కూడా లేడని, గత లోక్‌సభ 545 సభ్యుల్లో బీసీలు కేవలం 96 మంది మాత్రమేనని వాపోయారు. విద్య, ఉద్యోగ, రిజర్వేషన్లపై ఉన్న క్రీమీలేయర్‌ను తొలగించాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని, బీసీ జనగణన చేపట్టాలని కోరారు. సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ధర్నా కొనసాగగా, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, బీహెచ్ హనుమంతరావు, బడుగుల లింగయ్య, మహేందర్, కర్రీ వేణుమాధ